# ఇది మరో తెలుగు సినిమా కథ

డియల్ఎన్.శాస్త్రి



చౌదరి గారు గుంటూరులో పలుకుబడిగల వ్యక్తి. రెండు వందల ఎకరాల మాగాణి. అంతే కాక స్థానిక ఎమ్. ఎల్. ఏ. కొడుకు రంగా వ్యవసాయం చూసుకుంటున్నాడు. విజయ ఆయన గారాల బిడ్డ. కాకినాడ రంగరాయ వైద్య కళాశాలలో ఎమ్. బి. బి. ఎస్. చదువుతోంది. కూతురు కబ్బినట్టు కొడుక్కి చదువబ్బలేదు. చౌదరి గారు ఒకవిధంగా మంచివ్యక్తే. కాని భార్య పోవడంతో స్త్రీ లోలత్వం, ఒకవిధమైన మొండివైఖరి ప్రబలాయి.

అవి ఫోర్తియరు ఎమ్.బి.బి.ఎస్. పరీక్షలు. ఆ అమ్మాయి అరగంటనించీ బెక్కుతోంది. అడపా తడపా కన్నీళ్ళు తుడుచుకుంటోంది. ఆమె ప్రక్కన రవి పరీక్ష రాస్తున్నాడు. ఇదంతా గమనిస్తున్నాడు. తన కెందుకులే అని తన పేపరు రాసుకుంటున్నాడు. ఇంకా గంట టైముంది. 'అమ్మయ్య ఈవాళ పేపరు ఈజీగా ఉంది' అనుకున్నాడు రవి. ఆ అమ్మాయి ఇంకా ఏడుస్తోంది. పోనీ పలకరిస్తేనో? "ఏమండీ! ప్లీజ్. ఎందుకేడుస్తున్నారు?" అనడిగాడు రవి. "ఇప్పటివరకూ అన్ని పేపర్లు బాగా రాశాను. ఈ పేపరు నాకు కొంచెం కఠినంగా ఉంది. నిన్నట్నుంచీ ఒకటే తలపోటు. ఒక్కటీ గుర్తు రావడంలేదు. ఈ పేపరుపోతే క్లాసు పోతుంది. పరీక్షా పోతుంది" అంది. "ఫర్వాలేదు భయపడకండి" అని రవి ఆ గంట టైములో కొన్ని ఆన్సర్సు తయారు చేసి ఆవిడకిచెప్పి, కొన్ని తన పేపరులోంచి

రెండర్థాల పాటైతే సెన్సారోళ్లు పట్టుకుంటారని
నాలుగర్థాల పాట రాశాను సార్!!



చూపించి శాయశక్తులా సహాయం చేశాడు. అలా అయింది రవి, విజయల పరిచయం. రవికి మెడికల్ కాలేజీలో మంచి పేరుంది. టెన్నీసు, క్రికెట్, స్పోర్ట్సు అన్నింటిలోనూ అతనే ఫస్టు. అలాగే చదువులోకూడా ఫస్టే. ప్రతి ఏడాదీ ప్రథముడుగా ఉత్తీర్ణు డవుతున్నాడు. ఆడపిల్లలంటే చాలా గౌరవం. అటువంటి రవి స్నేహాన్ని ప్రతి ఆడపిల్ల కోరుకునేది. అయినా తను అందరికీ దూరంగా ఉంటూ వచ్చాడు. తండ్రి పంపే కొద్దిపాటి డబ్బు క్లుప్తంగా వాడుకుంటూ, స్కాలర్ షిప్పులతో చదువు సాగిస్తాడు. ఒక పేరుపొందిన డాక్టరు కావాలనే ఆశయం. విజయతో పరిచయ మయ్యేవరకు రవికి ఇంకే అమ్మాయి స్నేహం తెలియదు. అలా అయిన పరిచయం విజయతో ప్రేమగా మారింది. తను బ్రాహ్మణ యువకుడినని, పేదవాడినని తెలియజేసాడు. అయినాసరే విజయ చలించలేదు. అప్పట్నించీ, కాకినాడలోఉన్న అందమైన ప్రదేశాలన్నీ వారి విహారస్థలాలే అయ్యాయి. సముద్రపొడ్డు, సర్పవరం, భానుగుడి, కుళాయిచెరువు, గాంధీ నగరం పార్కు ఇవన్నీ రవి విజయల ప్రేమకు ఆటపట్టులు.

విజయ తమ ప్రేమ విషయం చౌదరిగారికి తెలియజేస్తుంది. చౌదరిగారు సనేమిరా ఒప్పుకోరు. కాని విజయ తండ్రి నెదిరించి అన్నవరం సత్యన్నారాయణస్వామి సాన్నిధ్యంలో రవిని వివాహం చేసుకుంటుంది. అప్పటికి వారిరువురూ హౌస్ సర్జన్సుగా ఉంటారు. వివాహానికి అనేకమంది మిత్రులు హాజరయి శుభాకాంక్షలు తెలియజేస్తారు.

రవి వ్యక్తిత్వం తెలిసిన అతని తల్లిదండ్రులు మనస్ఫూర్తిగా ఆశీర్వదిస్తారు. రవికి విజయకి హైద్రాబాదు ఉస్మానియా హాస్పిటలులో ఉద్యోగం దొరుకుతుంది: రోగుల సేవతోబాటు న్యాయమార్గాన డబ్బు సంపాదించడానికి రాత్రి పగలు ఇరువురూ కష్టపడతారు.

విజయని తన మేనల్లుడు చంద్రానికివ్వాలని చౌదరిగారు అనుకునేవారు. విజయ తనకి కాకుండా పోయినందుకు విజయమీద, చౌదరిగారిమీద చంద్రం కక్ష సాధించడానికి అవను కోసం వేచి ఉంటాడు.

చౌదరిగారు ఎమ్. ఎల్. ఏ. కావడంవల్ల అడపా తడపా హైద్రాబాదు వెళ్ళివస్తూ ఉంటారు. అక్కడ డాన్సరు రీటాతో పరిచయ మవుతుంది. అది క్రమేణా వృద్ధిచెందుతుంది. చౌదరిగారితోబాటు ఉండే చంద్రాన్ని కూడా రీటా ఆకర్షిస్తుంది. విజయ అక్కడే ఉందని తెలిసినా కలవాలని ప్రయత్నించరు చౌదరిగారు. కాని చంద్రం వాళ్ళని గమనిస్తూ ఉంటాడు.

హైద్రాబాదులోనే చౌదరిగారి తమ్ముడు రామయ్యగారు ఉంటారు. ఆయనకి చెప్పుకో తగ్గ ఆస్తిలేదు. రామయ్యగారి కుటుంబం విజయ రవిలని సొంతకూతురు అల్లుడుగా ఆద రిస్తారు. చౌదరి డబ్బు మనిషని బాధపడతారు. విజయ రవిలకి అజయ్ పుడతాడు. రవి 'విజయ నర్సింగు హోమ్' ప్రారంభిస్తాడు. వారిరువురు హైద్రాబాదులో లీడింగు డాక్టర్లు గానూ ఆదర్శ దంపతులుగానూ పేరు గడిస్తారు.

కాలగమనంలో ఇరవై సంవత్సరాలు గడుస్తాయి. రవి రామయ్యగారి సాయంతో మామ గారి భూములు ప్రక్కనే కొంత భూమి కొంటాడు. అదంతా విజయ,రవిల కష్టార్జితమే. ప్రత్యుపకారంగా రామయ్యగారి కొద్దిపాటి భూమిని రైతులనుండి ధనసహాయం చేసి విడి పిస్తాడు రవి. స్వంత నర్సింగుహోమ్ మూడు పువ్వులు ఆరుకాయలుగా సాగుతుంది. అజయ్ బాపట్లలో ఏజి బి.యస్.సి చదివి స్వంత భూముల్ని వ్యవసాయం చేస్తూ వుంటాడు. వ్యవసాయంలో కొత్త ప్రక్రియల్ని ప్రవేశ పెడతాడు. అజయ్‌కి మేనమామ కూతురు రాణితో పరిచయమై ప్రేమగా మారుతుంది. మాగాణీ క్షేత్రాలన్నీ వారి విహారస్థలా లయ్యాయి. రాణి గుంటూరులోనే బి.యస్.సి. చదువుతూ వుంటుంది. ఈసారి ఎలక్షన్లలో అందరి ప్రోద్బలం మీద చౌదరిగారికి వ్యతి రేకంగా అజయ్ నుంచుంటాడు. చౌదరిగారి విరోధులు ఆయన కుప్పల్ని కాల్చేస్తారు. చంద్రం ఇది అజయ్‌పైకి నెట్టుతాడు. ఈ గొడవకి విజయ రవిలు రావలసి వస్తుంది. రామయ్యగారి సహాయంతో అజయ్ నిర్దో షిత్వం నిరూపింపబడుతుంది.

ఆరోజు రిట్జ్‌లో కాలీగ్ స్వామినాధన్ అమెరికా వెళ్ళే సందర్భంలో సెండాఫ్ డిన్నరు జరుగుతుంది. రవి అటెండవుతాడు. డిన్న రయ్యేసరికి ఒంటిగంట దాటుతుంది. రవి వస్తూంటే చౌదరిగారు హోటల్ లోపలికి వెడుతూ కన్పిస్తారు. కాని పలకరించరు. తరు వాత రవి ఇంటికి చేరుకోగానే ఫోను వస్తుంది రీటా హత్య జరిగిందని. పోలీసులు ముందు చౌదరిగార్ని అరెస్టు చేస్తే రవి జామీనుపై విడిపిస్తాడు. తానా హత్యచేయలేదని చౌదరి గారు రవితో చెప్తారు. ఉదయం అయిదుగంటల ప్రాంతంలో రీటాకు తెలివివస్తుంది. చంద్రం తనని పొడిచాడని చెప్పి ప్రాణాలు విడుస్తుంది రీటా. పోలీసులు స్టేట్‌మెంటు రికార్డు చేస్తారు. చంద్రం రీటాతో చౌదరిగారు ఆ హోటలు గది లోనికి రావడానికి ముందే వచ్చి రీటాతో డబ్బు విషయంలో ఘర్షణపడతాడు. రీటా టాయ్‌లెట్ కని వెడుతుంది. చంద్రం వెళ్ళిపోయాడను కుంటుంది తిరిగివచ్చి. కాని చంద్రం పరదా వెనుక నక్కివుంటాడు. ఈ లోపులో చౌదరి గారు వస్తారు. రీటా ప్రేమవిషయమై వారిరు వురికి వాదప్రతివాదాలు జరుగుతాయి. ఇదే అద నుగా చంద్రం రీటాను వెనుకనుండి పొడిచి పారిపోతాడు. రీటా మట్టుకు చంద్రాన్ని గుర్తి స్తుంది.

రీటా చివరిమాటలు విన్న రవి చంద్రం కోసం జంటనగరాలన్నిచోట్లా గాలిస్తాడు. చివరి ప్రయత్నంగా సికింద్రాబాదు స్టేషనుకు వస్తాడు. కృష్ణా ఎక్స్‌ప్రెస్సు అప్పుడే బయలు దేరుతుంది. అందులో వెళుతున్న చంద్రాన్ని రవి గుర్తిస్తాడు. కారులో ఛేజ్ చేస్తాడు. చివ రకు ఖమ్మం దగ్గర అందుకోగలుతాడు. చంద్రాన్ని పోలీసులకి పట్టిస్తాడు రవి.

అజయ్ తాతగారిపై ఎలక్షనులో గెలవడంతో బాటు, దేశస్థాయిలో మేలిరకం అధిక వరి దిగుబడికి బహుమతి పొందుతాడు. చౌదరిగారు విజయని ,రవిని క్షమించమని వేడుకుంటాడు. రాణి అజయ్‌ల వివాహం అతి వైభవంగా జరి పిస్తారు చౌదరిగారు. □